# నిరాశ, నిస్పృహలకు లోనయిన ప్రతిపక్షాలు

- ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర వ్యాఖ్యలు



**యదార్థవాది, న్యూఢిల్లీ, 19 డిసెంబర్ :** పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తుండటంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ప్రతిపక్షాలు నిరాశ, నిస్పృహలకు లోనయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. ఆ ఫ్రస్టేషన్‌తోనే ప్రతిపక్ష పార్టీల సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీల ఈ తరహా ప్రవర్తన చూస్తుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వాళ్ల సంఖ్యలు మరింత దిగజారుతాయనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కాగా, పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని

మిగతా 3లో

# పేదింటికి కొత్త రూపు

- ప్రభుత్వ పరిశీలనలో మూడు నమూనాలు
- గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తులన్నీ రద్దు
- గ్రామసభల్లో కొత్తగా స్వీకరణ.. అర్హుల ఎంపిక
- పేరు 'ఇందిరమ్మ ఇల్లు'.. నిర్మాణానికి 5 లక్షలు
- ఈ నెల 28 నుంచి దరఖాస్తుల ప్రక్రియ షురూ
- సాఫ్ట్‌వేర్ తేవాలా లేక ఆఫ్‌లైనా? అని చర్చలు
- ఏఈ, డీఈ, ఈఈ పోస్టుల భర్తీ



**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** గూడు లేని పేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు కాంగ్రెస్ సర్కారు సమాయత్తమవుతోంది. ఈ మేరకు గ్రామాల వారీగా సభలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించనుంది. పథకానికి 'ఇందిరమ్మ ఇల్లు'గా నామకరణం చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. మూడు, నాలుగు డిజైన్లలో ఇంటి నమూనాలను గృహ నిర్మాణ శాఖ సిద్ధం చేస్తోందని, ఈ మేరకు శాఖాపరంగా ఫైలు కూడా కదిలిందని చెబుతున్నారు. కాగా, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ఆరు గ్యారెంటీల

మిగతా 3లో

# ఢిల్లీలో సీఎం రేవంత్ మంత్రాంగం

- ఒక రోజు పర్యటనలో విస్తృత స్థాయి భేటీలు
- వేణుగోపాల్‌తో మంత్రివర్గ విస్తరణపై మంతనాలు
- తెలంగాణ నుంచి సోనియా పోటీపై సమాలోచన
- ఉమ్మడి ఆస్తుల విభజనపై అధికారులతో చర్చలు..!
- కొత్తగా తెలంగాణ భవన్ నిర్మాణంపై దిశా నిర్దేశం
- తుగ్లక్ రోడ్‌లో కేటాయించిన ఇంటికి తొలిసారి..



**యదార్థవాది, న్యూఢిల్లీ, 19 డిసెంబర్ :** కాంగ్రెస్ అగ్ర నేతలతో భేటీ.. మంత్రివర్గ విస్తరణపై మంతనాలు.. ఉమ్మడి ఆస్తుల విభజనపై అధికారులతో సమావేశం.. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల ఆశావహుల విన్నపాలు వింటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడిపారు. ఒక రోజు పర్యటన కోసం మంగళవారం మధ్యాహ్నం 12.30కు రాజధాని చేరుకున్న ఆయన క్షణం తీరిక లేకుండా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ఢిల్లీ చేరుకోగానే నేరుగా లోధీ రోడ్‌లోని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, శాసన మండలిలో కాంగ్రెసకు బలం లేని విషయాన్ని ప్రస్తావిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పదవుల కేటాయింపు తదితర అంశాలను చర్చించారు. హైదరాబాద్‌లో

మిగతా 2లో

# శ్వేతపత్రాలకు వేళాయె!

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో వాస్తవాలు వెల్లడించనున్న ప్రభుత్వం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ
- అనంతరం శాసనసభలో లఘు చర్చ
- రేపు ఇరిగేషన్, విద్యుత్తుపై శ్వేతపత్రాలు
- గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులపై సర్కారు గురి
- విద్యుత్తు సంస్థల అప్పులు, నష్టాలపై విశ్లేషణ
- మాకూ ప్రజెంటేషన్ చాన్సివ్వండి: బీఆర్ఎస్
- మీ హయాంలో మాకు చాన్సిచ్చారా?: పొన్నం




**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** కొత్త ప్రభుత్వం ప్రకటించినట్లుగానే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుధవారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేయనుంది. ఈ మేరకు శాసనసభ కార్యకలాపాల ఎజెండాలో ఈ అంశాన్ని చేర్చింది. శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ఈ అంశంపై లఘు చర్చ చేపట్టనుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అదేపనిగా అప్పులు చేసి, రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిందని కాంగ్రెస్ సర్కారు ఆరోపిస్తోంది. బడ్జెట్ అప్పులు, గ్యారంటీ అప్పులు మొత్తం కలిపి రూ.5.50 లక్షల కోట్లకు మించిపోయాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇటీవలే వెల్లడించారు. తెచ్చిన అప్పులను వేటికి వినియోగించారు? ఎంత మేర అసలు,

మిగతా 2లో

# జూనియర్ డాక్టర్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం



**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మంగళవారం ఉదయం జూనియర్ డాక్టర్లు సమావేశమై తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశం అనంతరం

మిగతా 3లో

# విత్తన సరఫరాలో తెలంగాణ రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** రైతులకు విత్తన సరఫరా మరియు తెలంగాణ విత్తన రంగ అభివృద్ధి పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి, వ్యవసాయ శాఖ, విత్తనధ్రువీకరణ సంస్థ మరియు విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో

మిగతా 3లో

# నేడు భూదాన్ పోచంపల్లిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన



**యదార్థవాది, యాదాద్రి భువనగిరి, 19 డిసెంబర్ :** బుధవారం భూదాన్ పోచంపల్లిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించనున్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణానికి రాష్ట్రపతి రాక సందర్భంగా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. హెలీప్యాడ్ వద్ద డాగ్, బాంబు స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. హెలికాప్టర్ ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రత్యేక పోలీసు బలగాలు సభా ప్రాంగణాలను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. రాష్ట్రపతి రాక సందర్భంగా పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలను అన్ని శాఖల

మిగతా 4లో

# డిసెంబర్ 9వ తేదీలోగా నెరవేరుస్తామన్న కాంగ్రెస్ గ్యారంటీల పరిస్థితి ఏంటి

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఎస్ లో లో పలు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా ప్రజలను మోసగించేలా అ బద్దపు హామీలు ఇవ్వడం వలనే మా పార్టీ ఎన్నికల్లో ఓడిపోయింది. ఇచ్చిన హామీ మేరకు డిసెంబర్ 9వ తేదీనా టికి నెరవేరుస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీల సంగతి ఏమిటని ప్రశ్నించారు. రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తామన్న

మిగతా 5లో

# తమిళనాడులోని దక్షిణ జిల్లాల్లో వర్షాలు..

రైలులో చిక్కుకుపోయిన 800 మంది ప్రయాణికులు..!



**చెన్నై, డిసెంబర్ 19:** తమిళనాడులోని దక్షిణ జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గత మూడురోజులుగా విస్తారంగా

మిగతా 4లో

# చైనాలో భారీ భూకంపం.. 116 మంది మృతి



**బీజింగ్, డిసెంబర్ 19:** భారీ భూకంపంతో చైనా వణికిపోయింది. భూకంప తీవ్రతతో వాయవ్య చైనాలో పెద్ద సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. దీంతో 116 మంది మరణించారు. 400

మిగతా 5లో



యదార్థవాది, జగిత్యాల, 19 డిసెంబర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ఎన్నికై మొదటి సారిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జగిత్యాల కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, అభినందనలు తెలిపారు.. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, పట్టణ ఉపాధ్యక్షులు నయీమ్, ప్రధాన కార్యదర్శి నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఉన్నారు.

## మహిళలు వెర్సస్ ఆటో డ్రైవర్లు

- గోపాల్ రావు పేటలో ఆటో డ్రైవర్ల ధర్నా, మహిళల వాగ్వాదం

**యదార్థవాది, కరీంనగర్, 19 డిసెంబర్ :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామం లో ఆటో యూనియన్ అధ్వర్యంలో ఆటో డ్రైవర్లు యూనియన్ సభ్యులు ఈరోజు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లు యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చ ప్రభుత్వం కొలువుదీరిన వేళ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన సందర్భంగా తమకు జీవనోపాధి పూర్తిగా కరువైందని ,పనిచేస్తేనే పట్టెడన్నం తినే పరిస్థితి ఆటో నడుపుకుంటేనే మాది బ్రతికే పరిస్థితి బ్రతుకుతెరువు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు,..మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మేము స్వాగతిస్తున్నప్పటికి..మా బ్రతుకులకు భరోసా కల్పించమని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. మహిళలు ఆటోలు ఎక్కుతేనే మాకు ఇంతో అంతో వచ్చేదని అలాంటి వారికి ఉచిత బస్సు ప్రయాణం వల్ల కనీసం రోజుకు 100 రూపాయలు కూడా తాము సంపాదించ లేక పోతున్నాము దీనితో మా బ్రతుకులు బజారున పడే దుస్థితి ఎదురైందని వాపోయారు,ప్రభుత్వం మరో మారు మా ఆటో డ్రైవర్ల పరిస్థితిపై ఆలోచించి న్యాయం చేయలని కోరారు.

అయితే రోడ్డుపై ఆటో డ్రైవర్లు ఆందోళన చేపట్టడంతో ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో అందులోని మహిళలు కల్పించుకొని నిరసనకారులతో వాగ్వివాదానికి దిగారు. మహిళల కోసం ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెడితే ఆ పథకాన్ని రద్దు చేయమని ధర్నా చేపట్టడం ఎందుకంటు వారు రోడ్డుపైకి వచ్చి ఆటో డ్రైవర్లతో వాగ్వివాదం చేపట్టడం కోస మెరుపు. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి మహిళలకు సర్దు చెప్పి ఆటో డ్రైవర్ల ధర్న విరమింప చేశారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ మంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి భాగం)

రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన 28వ తేదీ నుంచి మరో రెండు గ్యారెంటీల అమలు ప్రక్రియ ప్రారంభం గురించి వేణుగోపాల్‌కు వివరించారు. లోకసభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచేలా.. తెలంగా ణ నుంచి అగ్రనేత సోనియా గాంధీ పోటీ అంశంపై సమాలోచనలు జరిపారు. అనంతరం తుగ్లక్ రోడ్‌లో అధికారికంగా కేటాయించిన 23వ నంబరు ఇంటిని సందర్శించారు. ఈ బంగళా 20 ఏళ్లుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంగా ఉంది. అయితే, రేవంత్‌కు కేటాయింపు నేపథ్యంలో కేసీఆర్ నేమ్ ప్లేట్‌ను అధికారులు మార్చారు. కాగా, తుగ్లక్ రోడ్‌లోని నివాసంలో మంగళవారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి సహచర ఎంపీలకు విందు ఇచ్చారు. వైసీపీ ఎంపీ రఘురామరాజు, బీజేపీ ఎంపీ సీఎం రమేష్, టీఎంసీ ఎంపీలు హాజరయ్యారు. దక్షిణాదికి చెందిన పలు వంటకాలను అతిథులకు వడ్డించారు.

### సంస్కృతిని ప్రతిబింబించేలా టీ భవన్

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఓఎస్డీ సంజయ్ జాజుతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. భవన్ మ్యాప్‌ను పరిశీలించారు. భవన్ విస్తీర్ణం ఎంత? అందులో ఉన్న భవనాలు, వాటి స్థితి, తెలంగాణ వాటా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సీఎం ప్రశ్నించగా.. 8.245 ఎకరాలు వస్తుందని జవాబిచ్చారు. కాగా, ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు, సిబ్బంది నివాస గృహాల స్థితిపై సీఎం ఆరా తీశారు. 40 ఏళ్ల క్రితం కట్టినవి కావడంతో చాలావరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆస్తుల విభజనపైనా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. పలు సూచనలు ఇచ్చారు.

### పదవులపై సీఎం ప్రసన్నానికి..

పదేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడంతో పదవులు దక్కించుకునేందుకు పోటీ పడుతున్న పలువురు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వచ్చారు. వీరిలో ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులు, టికెట్ ఆశించి భంగపడినవారు ఉన్నారు. అధిష్ఠానం ముఖ్యులతో పాటు సీఎం రేవంత్‌ను కలిసేందుకు ప్రయత్నించారు. ఎమ్మెల్సీతో పాటు మంత్రి పదవి ఆశిస్తున్న మాజీ క్రికెటర్ అజహరుద్దీన్, నాంపల్లిలో ఓటమిపాలైన ఫిరోజ్ ఖాన్‌లు యమునా బ్లాక్‌లోని రేవంత్ నివాసానికి చేరుకున్నారు. సీఎంను కలిసేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది అనుమతించలేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రిజర్వ్‌డ్ సీటు నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేయడం, పార్టీకి తమ కుటుంబం చేసిన సేవలను అధిష్ఠానానికి వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ ఏకైక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రివర్గంలో చోటు కల్పించాలని సీఎం రేవంత్, కేసీ వేణుగోపాల్, పార్టీ పెద్దలను కలిసి కోరారు.

కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగింది. లోన్ యాప్స్ మీద కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.లోకసభలో సభ్యులు అడిగిన ఓ ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో నిర్మలా సీతారామన్ లోన్ యాప్స్ గురించి పేర్కొన్నారు. ప్రజలకు ప్రాణ సంకటంగా మారిన లోన్ యాప్స్‌ను గూగుల్ సంస్థ తొలగిస్తున్నదని తెలిపారు. 2021 ఏప్రిల్ నుంచి 2022 జూలై మధ్య కాలంలో ఏకంగా 2,500 మోసపూరిత లోన్ యాప్‌లను గూగుల్ తొలగించిందని వెల్లడించారు.ప్రజలను మోసం చేస్తున్న యాప్‌ల మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని తన సమాధానంలో నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వర్షానికి మొలిచిన పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫ్రాడ్ లోన్ యాప్‌ల మీద కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. అందుకోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కలిసి



పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.ఫ్రాడ్ లోన్ యాప్స్ గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జనం వాటిపై అవగాహన పెంచుకుంటే మోసాల బారినపడకుండా ఉండవచ్చని సూచించారు.

మోసపూరిత రుణ యాప్‌లను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా, చట్టపరమైన నియమాలను పాటిస్తున్న యాప్‌ల జాబితాను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గూగుల్‌తో పంచుకుందని తెలిపారు.

## పార్లమెంట్‌లో నిరసనలు

**యదార్థవాది, న్యూఢిల్లీ, 19 డిసెంబర్ :** పార్లమెంట్ లో విపక్షాల నిరసనలతో గందరగోళం నెలకొంది. ఈ నెల 13న లోక్ సభలో ( ఆగంతుకుల చొరబాటుకు సంబంధించి భద్రతా వైఫల్యంపై హోం మంత్రి ప్రకటన చేయాలంటూ విపక్ష ఎంపీలు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మరో 49 మంది ఎంపీలపై వేటు పడింది. సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారని స్పీకర్ విపక్ష ఎంపీలపై వేటు వేశారు. ఈ మేరకు సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్ కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్ సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఎంపీలు సుప్రియా సూలే, ఫరూఖ్ అబ్దుల్లా, శశిథరూర్, మనీశ్ తివారీ, కార్తి చిదంబరం, డింపుల్ యాదవ్, డానిష్ అలీ సస్పెండైన వారిలో ఉన్నారు. ఈ సమావేశాల మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.

### ఉభయ సభలు వాయిదా

విపక్షాల ఆందోళన నేపథ్యంలో మంగళవారం కూడా ఉభయ సభలు స్తంభించాయి. లోక్ సభలో భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని, విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ సైతం ఎత్తేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. స్పీకర్ వెల్ లోకి వెళ్లి మరీ నినాదాలు చేశారు. దీంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. అటు, సస్పెన్షన్ కు గురైన ఎంపీలు అడిగిన 27 ప్రశ్నలను లోక్ సభ ప్రశ్నల జాబితా నుంచి తొలగించారు.

### మొత్తం 141 మందిపై

కాగా, లోక్ సభలో గత వారం 13 మందిని, సోమవారం మరో 33 మందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజా సంఖ్యతో కలిపి ఇప్పటి వరకూ లోక్ సభలో 95 మంది ఎంపీలపై వేటు పడింది. అటు, రాజ్యసభలోనూ ఇప్పటివరకూ 46 మంది సస్పెండ్ అయ్యారు. దీంతో ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 141 మంది విపక్ష ఎంపీలపై వేటు పడినట్లైంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 22 (శుక్రవారం)తో ముగియనున్నాయి.ఈ నెల 13న గుర్తు తెలియని వ్యక్తి లోక్ సభలో ప్రవేశించి హల్ చల్ చేశాడు. గ్యాలరీలో నుంచి సభలోకి దూసుకొచ్చి టియర్ గ్యాస్ వదిలాడు. దీంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో భయంతో ఎంపీలు పరుగులు పెట్టారు. ఆ రోజు స్పీకర్ వెంటనే సభను వాయిదా వేశారు.

జీరో అవర్ లో ఈ ఘటన జరగ్గా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఇద్దరు ఆగంతుకులను పట్టుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో పార్లమెంట్ లో భద్రతా వైఫల్యంపై విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అయితే, ఘటనకు సంబంధించి పోలీసులు కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో దాడి తర్వాత ప్రారంభమైన సమావేశాల్లో విపక్ష సభ్యులు పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఆందోళన కొనసాగించారు. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలంటూ పట్టుబట్టారు. ఈ క్రమంలో ఎంపీలపై క్రమశిక్షణా చర్యలు చేపడుతూ స్పీకర్, ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీఎం సీబీఐ విచారణకు ఆదేశించాలి

- బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్

**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం పై వివరాలు ఇవ్వాలని కాగ్ పలు దఫాలుగా కోరినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని రేవంత్ రెడ్డి గతంలో డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నాడు? ఆ డబ్బులను వసూలు చేసి పేద ప్రజల అకౌంట్స్ లో వేస్తానని గతంలో రాహుల్ అన్నారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్ కు ఉన్న అభ్యంతరం ఏంటి? ఎందుకు లేఖ రాయడం లేదు? అంటూ ప్రశ్నలు సంధించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా.. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను మెడిగడ్డ వరకే పరిమితం చేయాలని కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ మీద అనుమానం వ్యక్తం చేశారు.



కాళేశ్వరం మొత్తం మీద విచారణ జరగాలన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఒక వ్యక్తి చేసిన అతిపెద్ద అవినీతి కాళేశ్వరం ప్రాజెక్ట్ అని తెలిపారు.

సాక్ష్యాధారాలు ఉన్నాయని గతంలో రేవంత్ రెడ్డి.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారికి లేఖ రాశారని గుర్తు చేశారు. ఇప్పుడు సీఎం గా తన దగ్గర ఉన్న ఆధారాలను పంపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి , రాణా ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పోరాడుతున్నానని పగబట్టారు..!

- నా వార్డు లోనే నన్ను బద్నాం చేస్తున్నారు
- అధికారుల తీరు బాధాకరం
- కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ ఆవేదన

**యదార్థవాది, జగిత్యాల, 19 డిసెంబర్ :** జగిత్యాల మున్సిపల్ లో పెరిగిన అవినీతి, అక్రమాలపై నిత్యం పోరాడుతున్నానని తెలిసి అధికారులందరు కుమ్మక్కై నా వార్డులోనే నన్ను బద్నాం చేసే ప్రయత్నాలకు తెరతీశారని జగిత్యాల మున్సిపల్ 35 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని హన్మాండ్ల జయశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో గత నాలుగేండ్లుగా జగిత్యాల మున్సిపల్ లో జరుగుతున్న ప్రతి ప్రజావ్యతిరేక చర్యను వ్యతిరేకిస్తూ వస్తున్నాను. కొత్త జిల్లాలో పరిపాలన జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల చేతుల్లో ఉందని భావించి ఎన్నో ఫిర్యాదులు చేశానని వీటన్నిటిని మీడియాకు ఇస్తూ ప్రజల ముందుంచానని జయశ్రీ పేర్కొన్నారు. తన ఫిర్యాదులతో మింగుడుపడని పురపాలకులు, అధికారులు, జిల్లాస్థాయి అధికారులు కొత్త ఎత్తుగడను తెరలేపారన్నారు. మునిసిపల్ పరిధిలో సక్రమ నిర్మాణమైనా వేళల్లో లంచాలు ఇవ్వనిదే నిర్మాణాలు పూర్తికావన్న విషయాన్ని స్థానిక ప్రజలే బహిరంగంగా మాట్లాడుతున్నారన్నారు. తనతో ఎదురవుతున్న ఇబ్బందులను తట్టుకోలేక నావార్డులో ఎవరైనా ఇంటి నిర్మాణం అనుమతి పొంది నిర్మాణ పనులు మొదలెడితే నేను ఫిర్యాదు చేసినట్లు ఇంటి యజమానికి నోటీసులు ఇస్తూ నా వార్డు ప్రజల ముందు నన్ను బద్నాం చేసే ప్రయత్నాలు మొదలెత్తరని అనుమల్ల జయశ్రీ ఆవేదనతో పేర్కొన్నారు. ఇలాంటి విషయాలను 35 వ వార్డు ప్రజలు నమ్మవద్దని నన్ను వార్డు ప్రజల ముందు దోషిగా చిత్రీకరించి చర్యలకు పునుకొన్నారని ప్రజలు గుర్తించాలని జయశ్రీ



కోరారు. నేను ఎప్పుడు వార్డు ప్రజల కోసమే పనిచేస్తానని జయశ్రీ పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే సంజయ్ కుమారే మునిసిపల్ కు క్యాన్సర్ రోగం సోకిందని అన్న విషయం అందరికి తెలిసిందేనని జయశ్రీ పేర్కొన్నారు. గౌరవ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని వెంటిలేటర్ పై చేరిన మున్సిపల్ పై దృష్టి సారించి చర్యలు తీసుకొని పునర్ జీవం పోయాలని హన్మాండ్ల జయశ్రీ కోరారు.



యదార్థవాది, మణుగూరు, 19 డిసెంబర్ : మణుగూరు మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన పాటి నాగరాజు గారి కుమారుడు పాటి సిద్ధివిగ్నేశ్వర్ జూనియర్ నేషనల్ ఫుట్ బాల్ ఎాఉఈ క్రీడకు మణుగూరు నుండి ఎంపికైనందున తన ఆర్థిక స్థోమత బాలేదని తెలుసుకొని ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ లో క్రీడాకారుడిని అభినంధించి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అటానమస్ బాటలో పాలిటెక్నిక్‌లు

- అఖిల భారత సాంకేతిక విద్యామండలి మార్గదర్శకాలు జారీ
- గతంలో డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలకు స్వయంప్రతిపత్తి హోదా
- ఇదే తరహాలో పాలిటెక్నిక్ కళాశాలలకు ఇచ్చేందుకు చర్యలు



**యదార్థవాది,హైదరాబాద్, 19 డిసెంబర్ :** రాష్ట్రంలో పాలిటెక్నిక్ కాలేజీలు అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదాను దక్కించుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు ముందువరుసలో ఉన్నాయి. ఇదివరకు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కాలేజీలకు అటానమస్ హోదాను కల్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విద్యాసంవత్సరం నుంచి పాలిటెక్నిక్ కాలేజీలకు అటానమస్ హోదా ఇచ్చేందుకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) చర్యలు చేపట్టింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీచేసింది. రాష్ట్రంలో 56 ప్రభుత్వ, 70 ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలున్నాయి.

## శ్వేతపత్రాలకు వేళాయె!

(మొదటి పేజీ తరువాయి భాగం)

వడ్డీ సొమ్మును చెల్లించారు? రానున్న రోజుల్లో ఈ అప్పుల భారం ఎలా ఉండబోతుంది? రాష్ట్రంలో ఒక్కొక్కరిపై ఎంత తలసరి అప్పు ఉంది? అనే వివరాలను సభా వేదికగా ప్రభుత్వం వివరించనుంది. అసెంబ్లీలో సభ్యులందరికీ విస్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేసిన స్క్రీన్ల ద్వారా ఈ అప్పులు, రాబడులు, వ్యయాల వివరాలను వెల్లడించనుంది. శాసనసభ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. తొలుత.. ఇటీవలి కాలంలో మృతి చెందిన ముగ్గురు మాజీ శాసనసభ్యులకు సభ సంతాపం తెలపనుంది. మెదక్ జిల్లా రామాయంపేట మాజీ ఎమ్మెల్యే రామన్నగారి శ్రీనివాసరెడ్డి, వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మృతికి సభలో స్పీకర్ సంతాప తీర్మానాలను ప్రవేశపెడతారు. అనంతరం మృతులకు సభ సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. ఆ తర్వాత ఆర్థిక పరిస్థితిపై లఘు చర్చ ఉంటుంది.

### నీళ్లు, కరెంట్‌పైనా శ్వేతపత్రం..

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్తు ప్రాజెక్టులపైనా ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో వీటిని విడుదల చేయనున్నారు. సీఎం ఆదేశాల మేరకు గడచిన పదేళ్లలో ఆ రెండు శాఖల ఆధ్వర్యంలో జరిగిన పనులు, సాధించిన పురోగతి, చేసిన అప్పులు, నష్టాలపై సమగ్ర వివరాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం, పరిపాలన అనుమతులు, ఇప్పటివరకు చేసిన ఖర్చు, ప్రతిపాదించిన ఆయకట్టు, స్థిరీకరించిన ఆయకట్టు, మిగిలిన ఆయకట్టుకు సాగునీటి సరఫరాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టు ద్వారా తరలించిన జలాలు, ఇందుకు అయిన నిర్వహణ వ్యయం, ప్రాజెక్టు కోసం చేసిన మొత్తం అప్పులు వంటి అంశాలతో శ్వేతపత్రం రూపొందిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతోపాటు ఇతర ప్రాజెక్టుల కింద ఉన్న మరో 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు సైతం సాగునీరు అందిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. ప్రాజెక్టుపై ఇప్పటి వరకు రూ.97 వేల కోట్లకు పైగా ఖర్చు చేయగా, నిర్మాణ అంచనా వ్యయం రూ.1.57 లక్షల కోట్లకు చేరింది. మరోవైపు సీఎం సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపైనా సమగ్ర వివరాలతో ప్రత్యేక నివేదికను సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనుల స్థితిగతులు, తెలంగాణ ఏర్పడడానికి ముందు చేసిన వ్యయం, తెలంగాణ వచ్చాక ఈ ప్రాజెక్టు విషయంలో జరిగిన జాప్యంపై కూడా నివేదిక రూపొందిస్తున్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించే అంశంపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. తుమ్మిడిహెట్టి బదులు గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన వార్ధా బ్యారేజీ నిర్మాణం విషయంలో ముందుకెళ్తారా? లేదా? అన్న అంశంపై ప్రకటన చేయవచ్చని తెలుస్తోంది.

కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు.ప్రజావాణిలో ధరణి సమస్యలు, పెన్షన్, డబుల్ బెడ్ రూం సమస్యలపైనే ప్రజల నుంచి ఎక్కువగా విజ్ఞప్తులు వస్తున్నాయి. గత ప్రభుత్వం తమ ఇబ్బందులను పట్టించుకోలేదని.. ఈ ప్రభుత్వమైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తాము అర్హులమైనా పెన్షన్, డబుల్ బెడ్ రూం ఇవ్వడం లేదని ప్రజలు మొరబెట్టుకుంటున్నారు.మంగళవారం ప్రజావాణిలో మొత్తం 5 వేలకు పైగా ప్రజల నుంచి వినతులు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అయితే ప్రభుత్వం పాలసీపరంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని.. వాటి ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. త్వరలోనే కీలక అంశాలపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. అప్పటివరకు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ప్రజలు వేచి ఉండాలని కోరారు.

వివరాలను వెల్లడించారు. మంగళవారం 5,126 దరఖాస్తులు వచ్చాయ తెలిపారు. అందులో ఎక్కువ అప్లికేషన్లు డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం వచ్చాయని పేర్కొన్నారు.నిరుద్యోగులు కూడా ఎక్కువ సంఖ్యలో వచ్చారని తెలిపారు. వాళ్ల సమస్యలు ఖచ్చితంగా పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం ఫ్రీ బస్ అమలు చేస్తున్నాం. బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆటో వాళ్లు ఇబ్బంది పడుతున్నారని.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆటో వాళ్లు తమ సోదరులే అని..వాళ్లకు ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. సమస్య పరిష్కరించేవరకు



ఓపికగా ఉండాలని మంత్రి కోరారు.



యదార్థవాది, హనుమకొండ, 19 డిసెంబర్ : మంగళ వారం కాజీపేట పట్టణంలో, డిమార్ట్ పక్కన, కార్మెల్ బాప్టిస్ట్ చర్చ్‌లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ సంబరాలలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నరు. ఎమ్మెల్యేతో పాటు, క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజలి, యువజన కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కుల రామాకాంత్ రెడ్డి, చర్చ్ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ 62, 63 డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవాళ్టి నుంచి అసెంబ్లీ

**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** తెలంగాణ రాజకీయం హీటెక్కుతోంది.. మున్ముందు రాజకీయాలు ఏ రకంగా ఉండబోతున్నాయనే.. అంశంపై అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతూనే దాదాపుగా ఓ క్లారిటీ వచ్చేసింది. సాధారణంగా తొలి సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయిలో జరిగిన సందర్భాలు చాలా తక్కువగా ఉంటాయి. కానీ తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్నంగా తొలి సమావేశాలే హాట్ హాట్‌గా సాగాయి. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తగ్గేదేలే అన్నట్టుగా వ్యవహరించాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వెలికి తీస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటుంటే.. దేనికైనా రెడీ అని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తేల్చిచెప్పింది. గతాన్ని గుర్తు చేస్తూ గులాబీ పార్టీని కట్టడి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ చేస్తుంటే.. ఆ గతాన్నే తమ బలంగా మార్చుకోవాలని డిసైడ్ అయ్యింది కేసీఆర్ టీమ్. తొలి సమావేశాల్లోనే అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ వార్ ఓ రేంజ్‌లో సాగింది. అయితే, వాయిదా పడిన అసెంబ్లీ సమావేశాలు మళ్లీ బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ సర్కార్ శాఖలవారీగా శ్వేతపత్రాలు కూడా విడుదల చేస్తామని చెబుతుండటంతో బీఆర్ఎస్ కూడా సిద్ధమవుతోంది.ఈ క్రమంలో తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కు మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

కాంగ్రెస్ పార్టీ శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తే.. భారత రాష్ట్ర సమితి పార్టీ కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయడానికి అనుమతి మంజూరు చేయాలంటూ హరీష్ రావు లేఖ రాశారు. హరీష్ రావు లేఖలో ఏం రాశారంటే.. "రేపటి నుంచి జరిగే శాసనసభ సమావేశాలలో ఆర్థిక, సాగునీటి, విద్యుత్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం ఉంది. ఒక వేళ ప్రభుత్వానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు అనుమతించినట్లైతే, దీనికి సంబంధించి ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు సభ ద్వారా మా వెర్షన్ చెప్పవలసి ఉంటుంది. మేము కూడా సభలో ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. కావున భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షానికి కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వగలరని మనవి." అంటూ తన్నీరు హరీష్ రావు స్పీకర్ కు లేఖలో వివరించారు.

# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- వందలాది సంవత్సరాల ఆచారం
- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

**యదార్థవాది,తిరుమల, 19 డిసెంబర్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వేడుకగా జరిగింది. డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 6 గంటలకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగు గంటల పాటు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో వందల సంవత్సరాలుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గర్భాలయం, ఉప ఆలయాల గోడలకు ముప్పు వాటిల్లకుండా సుగంధభరితమైన పరిమళ ద్రవ్యాలతో ప్రోక్షణం చేసినట్టు తెలిపారు.కాగా, వేకువజామున స్వామివారికి తిరుప్పావై నివేదించిన అనంతరం శ్రీవారి మూలవిరాట్టును పట్టు పరదాతో కప్పి వేశారు. అనంతరం ఆనందనిలయం మొదలుకుని బంగారు వాకిలి వరకు, ఆలయంలోని ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. శుద్ధి పూర్తి అయిన తర్వాత నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.ఆలయశుద్ధి చేసిన అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం

**యదార్థవాది,హైదరాబాద్, 19 డిసెంబర్ :** ఆటో డ్రైవర్లకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని.. కొంచెం ఓపిక పట్టాలని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే.. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఉపాధి కోల్పోయామంటూ ఆటో డ్రైవర్లు బాధపడుతున్నారు. కొందరైతే బాధతో కన్నీళ్లు కూడా పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు కూడా దిగారు. ఈ నేపథ్యంలోనే.. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఉపశమనం కలిగించే ముచ్చట వినిపించింది.

ఆటో డ్రైవర్లకు కచ్చితంగా న్యాయం చేస్తామని.. అప్పటి వరకు కొంచెం ఓపిక పట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాభవన్‌లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్ర మానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రెండు వైపులా భారీ క్యూలైన్లలో జనాలు బారులు తీరారు. ప్రజల సమస్యలను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు. ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఉదయం 10 గంటలలోపు హాజరైన వారికి అవకాశం కల్పించారు. అయితే.. అందులో.. అగ్రి గోల్డ్ బాధితులు ఎక్కువగా ఉండటం గమనార్హం. ధరణి, పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల లాంటి సమస్యలకు సంబంధించిన బాధితులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు.

తెలంగాణ స్టేట్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్, బీఎంఎస్ అనుబంధ టీఎస్‌పీటీఎంఎం ఆధ్వర్యంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణాలపై పునరాలోచన, బస్సుల సంఖ్య తగ్గించడం, ఓలా, ఉబర్, ర్యాపిడ బైక్‌ల అక్రమ వ్యాపారాన్ని నిషేధించడం వంటి డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. త్వరలో ఆటో యూనియన్లతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆటో వాళ్ళు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఆటో వాళ్లు మా సోదరులే? వాళ్ళకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఆటో వారి విషయంలో ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు కొంచెం ఓపికగా ఉండాలని సూచించారు. అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వ ఆలోచన ఉంటుందని అన్నారు. ఎవరూ నిరసపడొద్దని, త్వరలోనే మీ సమస్యలకు పరిష్కారం మార్గం చూపుతామని తెలిపారు.

# రేవంత్ కలవనున్న టాలీవుడ్ పెద్దలు

**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మధ్య మర్యాదపూర్వక భేటీలు మొదలు అయ్యాయి. ఇటు సినిమా ఇండస్ట్రీ, అటు గవర్నమెంట్ మధ్య అగ్ర నిర్మాత దిల్ రాజు వారధిగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పార్టీకి చెందిన అగ్ర నేతలలో ఒకరైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మంత్రి పదవి చేపట్టిన తర్వాత చిత్రసీమ నుంచి ఎవరైనా కలిశారా? అని విలేఖరులు ఓ సమావేశంలో ప్రశ్నించగా... 'లేదు. ఒక్కరు కూడా ఫోన్ చేయలేదు' అని సమాధానం ఇచ్చారు. అయితే... ఈ రోజు ఆయనను టాలీవుడ్ పెద్దలు కలిశారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఈ రోజు తెలుగు చిత్ర పరిశ్రమలో పెద్దలు, 24 శాఖలకు చెందిన వివిధ సభ్యులు కొందరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ నెల 21తో (గురువారం) తెలుగు చిత్రసీమ పెద్దలు భేటీ కానున్నారని టాలీవుడ్ వర్గాలు వెల్లడించాయి. ఆ భేటీలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా జాయిన్ కానున్నారు.ముఖ్యమంత్రికి తెలుగు చిత్రసీమ ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు చిత్రసీమ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించనున్నట్లు సమాచారం. మన తెలుగు సినిమా ప్రముఖులలో చాలా మంది రేవంత్ రెడ్డికి సన్నిహితులు. అయితే, వ్యక్తిగత పరిచయాలు వేరు. పరిశ్రమ అంతా కలిసి వెళ్లి కలవడం వేరు కదా! తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు, అగ్ర నిర్మాత 'దిల్' రాజు నేతృత్వంలో తెలుగు సినిమా ఇండస్ట్రీ పెద్దలు అందరూ మంత్రి వద్దకు వెళ్లారు. మంత్రిని కలిసిన వ్యక్తుల్లో దర్శ కేంద్రులు కె. రాఘవేంద్రరావు, అగ్ర నిర్మాతలు సురేష్ బాబు, సి. కళ్యాణ్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి గౌరవ అధ్యక్షులు కెఎల్ దామోదర ప్రసాద్, గౌరవ కార్యదర్శి టి. ప్రసన్న కుమార్, ముత్యాల రాందాసు తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు రెండు దఫాలు కల్వకుంట్ల చంద్రశేఖర్ నేతృత్వంలోని భారతీయ రాష్ట్ర సమితి (ఒకప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి) అధికారంలోకి వచ్చింది. కెసిఆర్ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీతో ఫ్రెండ్లీగా వ్యవహరించింది. ఏపీ ప్రభుత్వంతో పోలిస్తే... టికెట్ రేట్స్ పెంపు విషయంలో గానీ, అదనపు ఆటలు (ఎక్స్ట్రా షోస్) వేసుకునే విషయంలో గానీ అనుమతులు చాలా సులభంగా వచ్చాయి. పలు సినిమా వేడుకలకు కెసిఆర్ తనయుడు కేటీఆర్, ఆ ప్రభుత్వంలో సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హాజరైన సందర్భాలు ఉన్నాయి. మరి, కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎవరు వస్తారో చూడాలి.

# హైదరాబాద్లో న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

- 31న రాత్రి ఒంటి గంట వరకే వేడుకలకు అనుమతి
- పబ్లు,రెస్టారెంట్లు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి
- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్రెడ్డి

**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** నగరంలో నూతన సంవత్సర వేడుకలకు అనుమతి తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. 31న రాత్రి ఒంటి గంట వరకే వేడుకలకు అనుమతి వుంటుంది. పబ్లు,రెస్టారెంట్లు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. 10 రోజుల ముందుగానే అనుమతి తీసుకోవాలి. ప్రతీ ఈవెంట్లో సీసీ కెమెరాలు తప్పనిసరని అయన అన్నారు. ఈవెంట్ల దగ్గర సెక్యూరిటీ,ట్రాఫిక్ గార్డులు ఉండాలి. పబ్బుల్లో డ్యాన్సర్లతో కార్యక్రమాలపై నిషేధం వుది. కెపాసిటీకి మించి పాస్లు జారీ చేయవద్దు. డ్రగ్స్, గంజాయి రవాణపై ప్రత్యేక నిఘా వుంచుతాం. అనుమతి లేకుండా లిక్కర్ సరఫరా చేయకూడదు. డ్రంక్ & డ్రైవ్లో దొరికితే కఠిన చర్యలు వుంటాయని అయన హెచ్చరించారు.

# పేదింటికి కొత్త రూపు

(మొదటి పేజీ తరువాయి భాగం)

అమలుపై దృష్టిసారించింది. ఇప్పటికే రెండింటిని అందుబాటులోకి తెచ్చింది. తాజాగా.. ఇంటి నిర్మాణ పథకానికి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబరు 28 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ సర్కారు హయాంలో వచ్చిన దరఖాస్తులన్నిటినీ రద్దు చేసి, కొత్తగా స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. పథకం పకడ్బందీ అమలుకు వీలుగా గృహ నిర్మాణ శాఖను బలోపేతం చేయాలని అధికారులు ప్రభుత్వానికి సూచించినట్టు తెలుస్తోంది. కాగా, పేదల ఇంటి నిర్మాణానికి సాయంపై పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తు ప్రక్రియకు సాఫ్ట్‌వేర్ తీసుకురావాలా లేక ఆఫ్‌లైన్‌లోనే స్వీకరించాలా అనే అంశంపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం 'గృహలక్ష్మి'కి అవలంబించిన విధానాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. గతంలో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడంతో తీవ్ర ఇబ్బందులు వచ్చాయని అధికారులు వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో స్వీకరణపై ప్రభుత్వం లోతుగా చర్చిస్తోంది. ఈ నెల 28నుంచి దరఖాస్తులను తీసుకోవాలని ప్రాథమికంగా నిర్ణయించిన నేపథ్యంలో గ్రామసభల్లో వివాదాలు లేకుండా ఆఫ్‌లైన్‌లో తీసుకుని, తర్వాత ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సర్కారు భావిస్తోంది. దరఖాస్తు నుంచి ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు దశల వారీగా వివరాలు తెలుసుకునేందుకు వీలుగా ఒక ఐడీని కేటాయిస్తే ఎలాంటి సమస్య ఉండదని కూడా నిర్ణయించినట్టు సమాచారం.

### పెద్దఎత్తున అధికారుల భర్తీ..

'ఇందిరమ్మ ఇల్లు' పకడ్బందీ అమలుకు ముందుగా గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం అసలు శాఖలో ఎంతమంది ఉద్యోగులున్నారు, ఇంకా ఎంతమంది అవసరం ఉంటుందనే వివరాలను సేకరించింది. బీఆర్ఎస్ సర్కారు గృహ నిర్మాణ శాఖలో కొత్త కార్యక్రమాలు లేవని, బలహీన వర్గాల గృహ నిర్మాణాలను కూడా ఇతర శాఖలు చేపడుతున్నాయని పేర్కొంటూ ఆర్అండ్‌బీలో విలీనం చేసింది. ఆస్తులు, అప్పులు సిబ్బంది సహా అప్పటికి ఆ శాఖ పరి?ధిలో నిర్మాణంలో ఉన్న ఇళ్లు, తదితర వ్యవహారాలన్నింటినీ అప్పగించింది. హౌజింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ, దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్స్ లిమిటెడ్ (దిల్)ను కూడా ఆర్అండ్‌బీలో కలిపేసింది. 500 మంది వరకు ఉద్యోగులను ఇతర డిపార్ట్‌మెంట్‌లకు బదిలీ (డిప్యూటేషన్) చేసింది. గృహ నిర్మాణ శాఖ రాష్ట్ర కార్యాలయం ప్రస్తుతం కేవలం 50 మందితోనే కార్యకలాపాలను సాగిస్తోంది. కాగా, కొత్త ప్రభుత్వం ఇందిరమ్మ పథకం అమలుకు క్షేత్రస్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు భర్తీ చేసి, గృహ నిర్మాణ శాఖను పూర్తిస్థాయిలో పునరుద్ధరించనుంది. దాదాపు 800 మంది ఏఈలు అవసరం పడుతారని, వీరితో పాటు డీఈలు, ఈఈలు కూడా అవసరమని శాఖ ప్రభుత్వానికి నివేదించింది. ఈ నేపథ్యంలో.. ఇతర శాఖల్లో పనిచేస్తున్నవారిని వెనక్కి పిలిపించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది.

# జూనియర్ డాక్టర్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం

(మొదటి పేజీ తరువాయి భాగం)

జూనియర్ డాక్టర్లు మీడియాతో మాట్లాడారు.వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాతో జరిపిన చర్చలు సఫలమైనట్లు పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి నెల 15వ తేదీ లోపు స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. పీజీ విద్యార్థులు వస్తున్న కొద్ది రూమ్స్ సరిపోవడం లేదని, కొత్తగా హాస్టల్ భవనాలు నిర్మించాలని కోరడంతో మంత్రి అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కొత్త భవనం నిర్మించాలని కోరామని, దానికి రెండు నెలల్లో శంకుస్థాపన చేస్తామని మంత్రి చెప్పినట్లు తెలిపారు

# జూడాల చర్చలు సఫలం

**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** తెలంగాణ రాష్ట్రంలో సమ్మెబాట పట్టిన జూనియర్ డాక్టర్లను చర్చలకు ఆహ్వానించారు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల సమస్యల పైన వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్టైఫండ్ ను రెగ్యులర్ గా వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరిన జూనియర్ డాక్టర్ల వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రతి నెల 15 వ తేదీ వరకు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో మరో కీలక విషయం పై స్పందించారు మంత్రి దామోదర రాజనర్సింహ. పూర్తి వివరాల్లోకి వెళితే..తమ సమస్యల పరిష్కారానికి నేటి నుండి విధులకు హాజరు కావడం లేదని సమ్మె నోటీసు ఇచ్చారు జూనియర్ డాక్టర్లు. వైద్యులకు రావలసిన స్టైఫండ్ మూడు నెలలుగా రావడం లేదని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని సమ్మెకు పిలుపునిచ్చారు జూనియర్ డాక్టర్లు. గత రెండు మూడు నెలల నుంచి తమకు రావాల్సిన స్థాయిఫాన్స్ సరిగా అందడం లేదని స్ట్రైక్ నోటీస్ ఇచ్చారు వైద్యులు. దీనికి సంబంధించిన నోటీస్ డిఎంఈకి అందించి మంగళవారం నుండి విధులకు హాజరు కావడం లేదని నోటీస్ ఇచ్చారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 8వేల మంది జూనియర్ డాక్టర్స్ సీనియర్ ప్రెసిడెంట్ డాక్టర్స్ సర్జన్స్ ఇలా వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వైద్యులు రేపటినుండి విధులు బహిష్కరించాలని సమ్మెకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంటెన్సివ్ చేస్తున్న హౌస్ సర్జన్లు దాదాపు 2500 మంది, పీజీలో స్పెషాలిటీ చేస్తున్నటువంటి 4000 మంది జూనియర్ డాక్టర్స్ , మరొక 2000మంది సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ 1500 మంది సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులు ఇలా దాదాపుగా వివిధ డిపార్ట్ మెంట్లలో 8వేల మంది వరకు వైద్య విద్యార్థులకు సరైన స్టైఫండ్ అందడం లేదని ఈ కారణం చేత ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని వైద్య విద్యార్థులు సమ్మె బట్ట పట్టారు. రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులాగా తమకు స్టఫ్ అండ్ రెగ్యులర్ గా అందే విధంగా రెగ్యులరైజ్ చేయాలని వాళ ్ళ డిమాండ్ చేస్తున్నారు.అయితే, సమ్మె అంశం పై వైద్య అధికారులు సోమవారం సాయంత్రం జూడాల తో మాట్లాడి మంగళవారం ఉదయం మంత్రి తో సమావేశానికి అవకాశం కల్పించారు. ఈ సమావేశం లో జూడాల ప్రధాన సమస్య అయిన స్టైఫండ్ ను ప్రతి నెల 15వ తేదీ వరకు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు మంత్రి. దీంతో పాటు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఉస్మానియా ఆసుపత్రి పెండింగ్ అంశం పై కూడా రెస్పాండ్ అయ్యారు మంత్రి. హెరిటేజ్ బిల్డింగ్ నీ కదిలించ కుండా వచ్చే రెండు నెలలో ఉస్మానియా ఆసుపత్రి కొత్త బిల్డింగ్ కి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు మంత్రి. దీనిపై కేవలం వైద్య విద్యార్థులు మాత్రమే కాదు.. యావత్ తెలంగాణ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనాల నిర్మాణం పనులను వీలైనంత త్వరగా మొదలుపెట్టాలని, అతి తక్కువ సమయంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని కోరుకుంటున్నారు.

# నిరాశ, నిస్పృహలకు లోనయిన ప్రతిపక్షాలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ప్రతిపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. పలు కీలక బిల్లులకు పార్లమెంట్ ఆమోదముంద్ర వేయించాలని చూస్తున్న కేంద్రానికి ఇది తలనొప్పిగా మారింది. దాంతో ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్‌లకు కేంద్రం తెరలేపింది. దాంతో ఇప్పటివరకు ఉభయసభల్లో మొత్తం 141 మంది ప్రతిపక్ష ఎంపీలు సస్పెన్షన్‌కు గురయ్యారు.

# విత్తన సరఫరాలో తెలంగాణ రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి భాగం)

ముఖ్యంగా, వచ్చే సీజన్ లో రోజుల్లో రైతులకు విత్తన సరఫరా మరియు నాణ్యమైన విత్తన లభ్యత (ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న) పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రైతులకు విత్తన లభ్యతలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను మరియు విత్తన కంపెనీలను ఆదేశించారు. విత్తన సరఫరాలో తెలంగాణ రైతులకు అధికప్రాధాన్యత ఇచ్చి, మిగతా విత్తనాలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసుకోవాలని కంపెనీలకు సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలో నకిలీ విత్తనాల సరఫరా లేకుండా చూడాలని, అలాంటి వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల వలన రైతులకు ఏదైనా నష్టం జరిగితే విత్తన కంపెనీలు తగిన నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలీ సూచించారు.

సాగేది. అది గతం.. ప్రస్తుతం టికెట్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. అసలు ఎందుకు బిఎన్నార్ అన్నదమ్ములకు ఈ పరిస్థితి వచ్చింది. అనంతపురం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి బి నారాయణ రెడ్డి 3సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989, 1999, 2004 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితుల వల్ల 2009లో నారాయణరెడ్డి సోదరుడు గుర్నాథ్ రెడ్డికి కాగ్రెస్ పార్టీలో చోటు కల్పించారు. గుర్నాథ్ రెడ్డి అనుకున్నట్లుగానే 2009లో అనంతపురం అర్బన్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన తర్వాత రాష్ట్రంలో అనుకొని రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. జగన్ పార్టీ పెట్టిన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పదవికి గురునాథ్ రెడ్డి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ తరపున ఉపఎన్నికల్లో పోటీ చేశారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అనంతరం 2014 ఎన్నికల్లో గురునాథ్ రెడ్డి ఓటమి చవిచుశారు. అనంతపురం జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా బిఎస్ఆర్ కుటుంబం ఉండేది. రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం జగన్ మోహన్ రెడ్డితో కలిసి నడిచారు. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో ఎటువంటి టర్న్ తీసుకుంటాయో తెలియని పరిస్థితి. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ గురునాథ్ రెడ్డి టిడిపి కండువా కప్పుకున్నారు. అక్కడ కొనసాగలేక మళ్లీ సొంతగూటికి వచ్చేశారు. ప్రస్తుతం ఎన్నికల సమీపిస్తుండడంతో ఈసారి ఎలాగైనా అనంతపురం వైసీపీ నుంచి బరిలోకి దిగేందుకు గుర్నాథ్ రెడ్డి పావులు కదుపుతున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో బిఎస్ఆర్ కుటుంబానికి పటిష్టమైన క్యాడర్ ఉంది. గురునాథ్ రెడ్డి సోదరుడు ఎర్రిస్వామిరెడ్డి అనంతపురం రాజకీయాల్లో తెర వెనక కీలక భూమిక పోషిస్తుంటారని నాయకులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నుంచి టికెట్ దక్కించుకోవాలని బిఎన్నార్ సోదరులు జోరుగానే ఎత్తుగడలు వేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకట్రామిరెడ్డి కొనసాగుతున్నారు.

## బస్సుల్లో పోటెత్తిన మహిళా అందోళన కారులు

**యదార్థవాది, జగిత్యాల, 19 డిసెంబర్ :** పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండు చేస్తూ తెలంగాణ లోని వివిధ జిల్లాల నుంచి మహిళలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు సీపీఎం ఆధ్వర్యంలో పిలుపు నివ్వగా ఆధార్ కార్డులు, దరఖాస్తులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్ రోడ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు కాగా తెలంగాణ వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ సందర్భంగా వేలాదిగా మహిళలు వచ్చి ఇప్పటికే రెండు నెలలుగా జగిత్యాల టిఆర్ నగర్ లో గల ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని వేలాదిగా గుడిసెలు వేసికొని కబ్జా చేశారు ఆ భూమిని తమకు రిజిస్ట్రేషన్ చేసి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు ..మరోవైపు బస్ లలో సీట్ల కెపాసిటీ మించి వందకు పైగా మహిళలు బస్ లలో ప్రయాణం చేస్తుండగా ఏదైనా ప్రమాదం జరుగుతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటరాని ఆందోళన చెందుతున్నారు.

## డ్రగ్స్ పై పోలీసుల కన్ను

**యదార్థవాది, హైదరాబాద్, 19 డిసెంబర్ :** హైదరాబాదు మత్తు మాఫియాపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. భాగ్యనగరాన్ని డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చేలా పోలీసులు టార్గెట్ నిర్దేశించుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి కూడా స్పష్టమైన ఆదేశాలు అందడంతో మొత్తం మాఫియా ఆట కట్టించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. తాజాగా హైదరాబాదులోని పలు పబ్బులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీలతో ఓనర్స్ లలో ఆందోళన మొదలైంది. హైదరాబాద్ డ్రగ్ ఫెడ్లర్లకు షెల్టర్ జోన్ లాగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి మత్తు పదార్థాలను నగరానికి తీసుకువచ్చి డ్రగ్ ఫెడ్లర్లు విక్రయానికి పాల్పడుతున్నారు. ప్రత్యేకంగా నెట్వర్క్లను ఏర్పాటు చేసుకుని ఖాకిలా కళ్ళు కప్పి డ్రగ్స్ విక్రయిస్తున్నారు. పోలీసుల నిఘా పెరగడంతో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ తమ దందాను కొనసాగిస్తున్నారు. తాజాగా పోలీస్ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ అంశంపై సీరియస్ అయ్యారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. హైదరాబాదులో పబ్బులపై వెస్ట్ జోన్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.

మొట్టమొదటిసారిగా ఈ తనిఖీలలో స్నిపర్ డాగ్స్ ను వినియోగించారు. స్నిపర్ డాగ్స్ తో పాటు క్లూస్ టీం ను కూడా వెంట తీసుకుని పబ్బుల్లో తనిఖీలు నిర్వహించారు. పబ్బుల్లో డ్రగ్స్ వినియోగం అధికంగా ఉంటుందనే భావన ఉంది. పబ్ ఓనర్స్ నేరుగా డ్రగ్ సప్లై చేస్తున్నట్టు ఆరోపణలు కూడా వచ్చాయి. తాజాగా పోలీసుల తనిఖీలతో పబ్ యాజమానులలో ఆందోళన మొదలైంది. న్యూ ఇయర్ ను క్యాష్ చేసుకోవడానికి ఇప్పటికే పబ్ నిర్వాహకులు పలు ఈవెంట్లను ప్లాన్ చేశారు. ఈవెంట్లో డ్రగ్స్ తో పాటు గంజాయి కూడా వినియోగించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో పబ్ లలో డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై పోలీసులు దృష్టి సారించారు. పబ్ లలో డ్రగ్స్ అమ్మకాలు కొనసాగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

కేవలం పబ్బులు మాత్రమే కాకుండా సిటీ శివారులో ఉండే ఫార్మ్ హౌస్ లపై కూడా ప్రత్యేక నిఘా ఉంచారు. ఫార్మ్ హౌస్ లలో సైతం సాంఘిక కార్యకలాపాలతో పాటు మత్తు పదార్థాల వినియోగం అధికంగా ఉంటుందని ఆరోపణలు వస్తున్నాయిఇదే కాకుండా డిసెంబర్ 31న పలు పబ్బులు ఏర్పాటు చేసిన ఈవెంట్లపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు పోలీసులు. గతంలో డ్రగ్స్ సప్లై చేసినట్టు ఆరోపణలు ఉన్న పబ్బుల పై ఈ నిఘా మరింత అధికం చేశారు. నిర్వాహకుల పైన అలాగే ఈవెంట్ ఆర్గనైజర్ల పైన గతంలో డ్రగ్స్ కి సంబంధించిన కేసులు ఉంటే వారిని హెచ్చరించనున్నారు పోలీసులు. పబ్బులలో ఫామ్ హౌస్ లో డ్రగ్స్ వినియోగిస్తూ పార్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. దీంతో పబ్ ఓనర్స్ లో ఆందోళన మొదలైంది. ఖాకీలా నిఘాతో డిసెంబర్ 31 ఈవెంట్స్ లను సిటీ శివారులో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించేందుకు కొంతమంది నిర్వాహకులు సిద్ధమవుతున్నట్టుగా సమాచారం. డ్రగ్ ఫ్రీ సిటీగా హైదరాబాదును మార్చాలి అన్న పోలీసుల ప్రయత్నాలు ఏ మేరకు సఫలీకృతం అవుతాయో చూడాలి మరి.

...గా తెలంగాణలో గులాబీ గుబాళిస్తే? ఇప్పుడు ఒక్కసారిగా సీన్ రివర్స్ అయ్యింది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు.. బీఆర్ఎస్‌ను సైడ్ చేసేసి, బస్తీమే సవాల్ అనుకుంటున్నాయి. దేనికదే ఖతర్నాక్ ప్లాన్‌తో ముందుకొస్తున్నాయి. ఎంపీ ఎలక్షన్స్‌లో ఇద్దరు అగ్రనేతల్ని ఈసారి రాష్ట్రంనుంచి బరిలో నిలిపేలా వ్యూహరచన చేస్తున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే జోష్‌ను కంటిన్యూ చేయాలనుకుంటోంది. అందుకే, సోనియాను.. తెలంగాణలోని ఏదో ఒక ఎంపీ స్థానం నుంచి బరిలో నిలిపేలా ఒప్పించాలని నిర్ణయించింది టీపీసీసీ. దీనిపై ఇవాళ జరిగిన పీఏసీ మీటింగ్‌లో? తీర్మానం కూడా చేసేసింది. మెదక్, మల్కాజ్‌గిరి, కరీంనగర్.. ఈ మూడింట్లో ఏదో ఒక స్థానం నుంచి ఆమెను బరిలో నిలపేలా ప్లాన్ చేస్తోంది. బీజేపీ సైతం.. పార్లమెంట్ ఎన్నికల్లో ఇదేటైపు అస్త్రాన్ని ప్రయోగించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.ప్రధాని నరేంద్ర



మోదీని.. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బరిలో దిగేలా ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు తెలంగాణ బీజేపీ నేతలు. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్ స్థానాల పేర్లు.. ఈ లిస్టులో వినిపిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో పార్లమెంట్‌బోర్డు పార్టీ నిర్ణయమే ఫైనల్ అంటున్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. అటు కాంగ్రెస్ నుంచి సోనియా.. ఇటు బీజేపీ నుంచి మోదీ ఒకవేళ నిజంగానే ఈ ఇద్దరు అగ్రనేతలు ఈసారి తెలంగాణ నుంచి బరిలో ఉంటే మాత్రం.. జనరల్ ఎలక్షన్స్‌లో ఈసారి రచ్చరచ్చే.

# పీకే.. సర్వేలతోనే సరా...

**పాట్నా, డిసెంబర్ 19:** ప్రశాంత్ కిషోర్! భారత రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు. ఎన్నికల వ్యూహకర్తగా రాజకీయ పార్టీలను అధికారాన్ని అందించిన వ్యక్తి. 2011లో నరేంద్ర మోదీకి మద్దతుగా మొదలైనా ప్రస్థానం... పుష్కర కాలంలో ఆయనకు సెలబ్రిటీ స్థాయిని అందించింది. పీకే అని పిలుచుకునే ప్రశాంత్ కిషోర్ సొంత రాష్ట్రం బిహార్. ఆయన మద్దతుతో 2014 నాటికి మోదీ జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. పీకే తన ఐప్యాక్ అనే టీం ద్వారా సర్వేలు నిర్వహిస్తారు. ప్రజలకు ఏం కావాలో పార్టీలకు చెబుతుంటారు. గెలవడానికి వ్యూహాలు పన్నుతుంటారు. పార్టీల విజయావకాశాలను మెరుగుపరుస్తారు.భాజపాతో పాటు జేడీ (యు), ఆప్, డీఎంకే, టీఎంసీ వంటి పార్టీలకు కూడా వ్యూహకర్తగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ ఘన విజయం తర్వాత ప్రశాంత్ కిషోర్ దేశం దృష్టిని ఆకర్షించారు. నాటి నుంచి పార్టీలన్నీ ఆయనను ఆశ్రయించడం ప్రారంభించాయి. గత మూడు నాలుగేళ్లలో జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అంచనాలన్నీ నిజమయ్యాయి. తదనంతర కాలంలో ఆయన కాంగ్రెస్‌తో దోస్తీ కట్టారు. ఆ పార్టీకి కొన్ని సూచనలు చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆయన వ్యూహంలో ఓ భాగమే. కానీ 2024లో కేంద్రంలో మళ్లీ భాజపాదే అధికారం అని ఆయనే తేల్చి చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషి చేసిన, పీకే ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి పని చేస్తున్నారని మీడియా కోడై కూస్తోంది. పార్టీలు ఫిరాయించడం ఆయనకు కొత్త కాదు. సైద్ధాంతిక విలువలు పార్టీలకే లేనప్పుడు, 'వ్యూహాలు' అమ్ముకునే ఐప్యాక్



లాంటి నుంచి ఎక్కువేమీ ఆశించక్కర్లేదు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశాన్ని ప్రశాంత్ కిషోర్ గెలుపు తీరాలకు చేర్చగలరా అనేదే అసలు ప్రశ్న. రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం.. ఆయన జనం మూడ్‌ను చెప్పగలరు. వాళ్లను ఎలా బుట్టలో వేసుకోగలరో చెప్పగలరు. ఓ పార్టీ మీద ప్రజల్లో వ్యతిరేకత ఉంటే దానిని మాత్రం అనుకూలంగా మార్చలేరు. స్థూలంగా చెప్పాలంటే పీకే జనాభిప్రాయాన్ని శాసించలేరు. ఆయనకు ఆ శక్తే ఉంటే మొన్న జరిగిన ఎన్నికల్లో... కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయి ఉండేది కాదు. తెలుగుదేశం పార్టీ కూడా ఆయన మీద గుడ్డిగా ఆధారపడకుండా... జనం మీద ఆధారపడటం మంచిదని ఆ పార్టీ శ్రేయోభిలాషులు సూచిస్తున్నారు.

# ఆరు రాష్ట్రాలకు స్పెషల్ పోలీసులు

**యదార్థవాది, న్యూఢిల్లీ, 19 డిసెంబర్ :** లోక్‌సభలో భద్రతా వైఫల్యం ఘటన పై ఢిల్లీ ప్రత్యేక విభాగం పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే నింది తులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రస్తుతం శీతకాల సమావేశాలు కొనసాగుతుండటంతో పార్లమెంట్ ప్రాంగణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రత్యేక విభాగానికి చెందిన బృందాలు ఆరు రాష్ట్రాల కు వెళ్లాయి. నిందితులను కూడా వెంట తీసుకెళ్లాయి. కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో కేసు వివరాలు సేకరిస్తున్నారు. నిందితుల బ్యాంకు ఖాతాల వివరాలు, పూర్వాపరాలను మరో 50 బృందాలు సేకరిస్తున్నాయి. పార్లమెంటులో అలజడి సృష్టించిన ఘటనకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝా ధ్వంసం చేసిన ఆధారాలను పోలీసులు కనుగొన్నారు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ఫోన్లను అతడు దహనం చేసినట్లు గుర్తించారు. కాలిపోయిన ఫోన్లను ఆదివారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ లో దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. నిందితులపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనుక ఉన్న మాస్టర్‌మైండ్ లలిత్ ఝా .కర్తవ్యపథ్ పోలీసుల ముందు లొంగిపోయాడు. రాజస్థాన్ పారిపోయిన లలిత్ ఝా...ఢిల్లీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సరెండర్ అయ్యాడు. దీంతో అతన్ని అరెస్ట్ చేసిన పోలీసులు దాడి ఘటనపై విచారిస్తున్నారు. మరోవైపు లోక్‌సభలోకి వెళ్లి స్మోక్ అటాక్ చేసిన సాగర్ శర్మ, మనోరంజన్...పార్లమెంట్ బయట రచ్చ చేసిన నీలమ్ దేవి, అమోల్ షిండేలను కస్టడీకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటనతో ఏ టెర్రర్ గ్రూపులకు సంబంధం లేదని తేలింది. కోల్‌కత్తాకు చెందిన లలిత్ ఝా...ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా సంచలనం రేపాలని అనుకున్నాడు. గురుగ్రామ్‌లోని విక్కీ శర్మ ఇంటికి సాగర్ శర్మ, మనోరంజన్, నీలమ్ అజాద్, అమోల్ షిండేలను పిలిపించాడు. ఆరుగురు లోపలికి వెళ్లి స్ప్రే చేయాలని భావించారు. ఇద్దరికే ఎంట్రీ దొరకడంతో విజిటర్స్ పాసులతో సాగర్ శర్మ, మనోరంజన్...లోక్‌సభలోకి వెళ్లారు. పార్లమెంట్ బయట నీలమ్, అమోల్ షిండేలు పొగ స్ప్రే చేశారు. లలిత్ ఝా వీడియో రికార్డు చేశాడు. అక్కడి నుంచి రాజస్థాన్ పారిపోవడానికి ముందే...సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేశాడు. మీడియాలో కవరయ్యేలా చూడాలని ఓ ఎన్జీవోకు వీడియో క్లిప్ పంపాడు.

# జనసైనికుల్లో అంతర్మథనం...

**యదార్థవాది, విజయవాడ, 19 డిసెంబర్ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా కూటమిని విజయం వైపు పయనించేలా చూడాలనుకుంటున్నారు. వైసీపీని ఓడించడమే ప్రధాన ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారు. అందుకోసమే టీడీపీతో పొత్తు పెట్టుకున్నారు. అయితే ఇప్పటికీ పవన్ కల్యాణ్ కు రాజకీయాల పట్ల సీరియస్ నెస్ లేదన్న కామెంట్స్ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. ఏపీ ఎన్నికలకు ఇంకా మూడు నెలలు మాత్రమే సమయం ఉంది. ఫిబ్రవరి నెలలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. అధికార వైసీపీ కూడా ఇప్పటి నుంచే అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు ప్రారంభించింది. నియోజకవర్గాలను మారుస్తూ కొంత మార్పు తెచ్చే ప్రయత్నానికి జగన్ శ్రీకారం చుట్టారు. పదకొండు నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చారు. మంత్రులకు కూడా మినహాయింపు ఇవ్వలేదు. ఒకవైపు అధికార వైసీపీ అంత సీరియస్ గా స్టెప్స్ వేస్తుంటే... పవన్ మాత్రం నింపాదిగా ఉన్నారు.

ఇప్పటి వరకూ ఏ నియోజకవర్గాల్లో పోటీ చేస్తామన్న క్లారిటీ ఆయనకు లేదు. అంతేకాకుండా వేళ్ల మీద లెక్కపెట్టినంత అంటే పదిలోపు నియోజకవర్గాల్లోనే జనసేనకు బలమైన అభ్యర్థులున్నారు. ఆర్థికంగా, సామాజికంగా బలమైన వారు పది మంది మాత్రమే ఉంటారన్నది కాదనలేని వాస్తవం. అలాంటి పరిస్థితుల్లో ఇతర పార్టీల నుంచి వచ్చే వారు కూడా లేరు. అధికార వైసీపీ నుంచి వస్తే చేర్చుకునే అవకాశం లేదు. బలహీనంగా ఉన్న కాంగ్రెస్ నుంచి వచ్చిన వారిని చేర్చుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు పవన్ కు ఉండవు. కానీ అసలా ప్రయత్నమే చేసినట్లు కనపడటం లేదు. తాను అందరితోనూ అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఉండి..ఎవరినీ నమ్మకపోతే.. ఇలాగే ఉంటది మరి. మరోవైపు వారాహి యాత్రను కూడా మధ్యలోనే నిలిపేశారు. యాత్రను ఆపేసి నెలలు కావస్తుంది. వారాహి యాత్ర తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో కొంత భాగంలో మాత్రమే తిరిగింది. జనం భారీగానే వచ్చారు. ఆ వేడిని ఆసాంతం ఎన్నికల వరకూ నిలపాలన్న స్పృహ జనసేనానిలో లేదు. ఇలాగయితే జనం దృష్టిలో పార్ట్ టైం పొలిటీషియన్ గానే పవన్ ముద్ర పడిపోతారు. ఏదో పార్టీ కార్యాలయంలో ఎంపిక చేసిన వారితో సమావేశం ఏర్పాటు చేసుకుని ప్రసంగించి వెళ్లిపోతే కుదరదు. క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాల్సి ఉంటుంది. జనం మనసులను గెలుచుకోవాల్సి ఉంటుంది. తన సభలకు జనాన్ని చేరవేసే అవసరం లేదు. అది పవన్ కు ఒక వరమనే అనుకోవాలి. కానీ దానిని పవన్ కల్యాణ్ సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.

వారాహి యాత్ర ఎందుకు మొదలు పెట్టినట్లు? ఎందుకు ఆపినట్లు? తనకు కొద్దో గొప్పో బలమున్న చోట మాత్రమే తిరిగితే మిత్రపక్షమైన టీడీపీ దృష్టిలో చులకనగా మారరా? సీట్ల పంపకాల విషయంలోనూ టీడీపీదే పైచేయి కాదన్న గ్యారంటీ ఉందా? అప్పుడు అనుకుని ఏం లాభం? తాను కష్టపడి తిరిగి జనంలో ఒక మూడ్ ను క్రియేట్ చేయగలిగితే టీడీపీ దానంతట అదే దిగి వస్తుంది. తన మద్దతును టీడీపీ కోరుకోవాలని కాని, తానే టీడీపీ మద్దతు కోసం పరితపించినట్లు కనిపిస్తే మరింత చులకనగా కారా? అన్న ప్రశ్నకు పవన్ నుంచి సమాధానం ఉండదు. పవన్ కల్యాణ? వైసీపీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకోకూడదు. టీడీపీ కూడా తన మాట కాదనకుండా చేసుకున్నప్పుడే జనసైనికులు వెంట నడుస్తారు. అభిమానులు అండగా నిలబడతారు. కాకుంటే మళ్లీ మొన్నటి ఎన్నికల ఫలితాలే వస్తాయన్నది విశ్లేషకుల అంచనా.



**యదార్థవాది, అన్నమయ్య, 19 డిసెంబర్ :** ఓబులవారిపల్లె రైల్వే స్టేషన్ లో ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు లోకో పైలెట్ మృతి చెందాడు. స్టేషన్ లో ట్రైన్ పూర్తిగా ఆగక ముందే లోకో పైలెట్ సుమన్ దిగే ప్రయత్నం చేసాడు. జారి పడడంతో తలకు గాయం అయింది. అక్కడికక్కడే మృతి చెందాడు. రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహం తరలించారు. ట్రైన్ అరక్కోణం నుంచి కడపకు వస్తుంది. రేణిగుంట రైల్వే పోలీసులు విచారణ చేస్తున్నారు.

## పాత బస్తీలో యువకుడు దారుణ హత్య

**యదార్థవాది,హైదరాబాద్, 19 డిసెంబర్ :** ఐస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మహమ్మద్ సాదిక్ అలీ ఖాద్రి అనే యువకునిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసారు. మహమ్మద్ సాదిక్ అలీ ఖాద్రి సంఘటన స్థలంలో మృతి చెందాడు. మృతుడు బాబా ఖాన్ ప్రాంతానికి చెందిన యువకునిగా పోలీసులు గుర్తించారు.. విషయం తెలుసుకున్న సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి మనోహర్ తో పాటు చంద్రాయన గుట్ట ఏసిపి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ని హత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు క్లూస్ టీం ను రంగంలో కి దింపి ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఏసీబీ వలలో కార్మిక శాఖ అధికారి

**యదార్థవాది, నిర్మల్, 19 డిసెంబర్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు కలకలం లేపాయి. జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినినగర్‌లో గల సహాయ కార్మిక శాఖ అధికారి సాయిబాబా తన కుమారుడి ద్వారా తన సొంత ఇంట్లో 25 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి తల్లి ఇటీవల మృతి చెందింది. అయితే మృతురాలు రిజిస్టర్ లేబర్ కావడంతో ఆమెకు రావాల్సిన లక్ష 30 వేల రూపాయల బెనిఫిట్స్ కోసం సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఫైల్ ను కార్మిక శాఖ కార్యాలయానికి పంపేందుకు 30 వేల రూపాయలను సాయిబాబా లంచంగా డిమాండ్ చేయగా 25 వేలు ఇచ్చేందుకు గంగయ్య ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో ఈరోజు మధ్యాహ్నం అతని ఇంటి వద్ద కుమారుడు దామోదర్ ద్వారా గంగయ్య డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 25 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకుని నిందితులను కరీంనగర్ కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పి పేర్కొన్నారు.

## అప్పులతో అభివృద్ధి పనులు

**యదార్థవాది, కరీంనగర్, 19 డిసెంబర్ :** మరో నెలలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుంది. గ్రామ పంచాయితీలో బిల్లులు పేరుకుపోయాయి. పెండింగ్ బిల్లుల కారణంగా.. సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. గత 18 నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో.. అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే పలువురు సర్పంచ్‌లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా.. మరో నెలలో సర్పంచ్‌ల పదవీకాలం కూడా ముగియనుంది. దీంతో పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నారు లోకల్ నాయకులు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. గ్రామ పంచాయతీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. స్థానికంగా నిధులు లేనప్పటికీ.. సర్పంచ్‌లు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. 18 నెలల నుంచి.. నిధులు రావడం లేదు. దీంతో కనీసం సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు. ఒకవేళ నిధులు విడుదలైనప్పటికీ.. విద్యుత్ బిల్లుల కోసం వినియోగిస్తున్నారు. గతంలో అప్పుల బాధ భరించలేక.. కొందరు సర్పంచ్?లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అంతేకాదు.. పదవి నుంచి తప్పుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచుల పదవీకాలం జనవరి 31తో ముగుస్తుంది. అయినప్పటికీ బిల్లులు మంజూరు గురించి ప్రభుత్వం నుంచి ఎంలాటి సమాధానం లేదు. తాము అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామని నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.మేడిపల్లి మండలం గోవిందరం సర్పంచ్ మధుకర్ సుమారుగా 18 లక్షల వరకు అప్పు చేసినట్లు చెబుతున్నారు. ఆ అప్పు చేసిన ధనాన్ని అభివృద్ధి పనుల కోసం వెచ్చించామంటున్నారు. కానీ నిధులు మంజూరు చేయలేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధులు విడుదలకు సంబంధిత అధికారులు చుట్టు తిరిగినా లాభం లేదని.. నిధులు మాత్రం మంజూరు చేయడం లేదని ఆవేదన చెందుతున్నారు.అదే విధంగా సైదాపూర్ మండలం ఆకునూరు సర్పంచ్ రమణారెడ్డి సుమారుగా 49 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేశానంటున్నారు. ఆయనకు కూడా నిధులు మంజూరు చేయలేదని వాపోతున్నారు. చాలా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీలు నిర్మిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయకున్నా.. సొంత డబ్బులు పెట్టుకొని పనులు చేస్తున్నారు. కానీ.. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అప్పుల పాలవుతున్నారు. నూతన ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. నిధులు మంజూరు కాకపోవడంతో.. ఆర్థికంగా చితికిపోతున్నామని సర్పంచ్‌లు తమ గోడును వినిపిస్తున్నారు. లక్షల రూపాయాలు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన చెందుతున్నారు.

# గౌతమ్ కోసం అలా ప్లాన్ చేస్తున్న మహేష్



సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మహేష్ తో పాటు తరచుగా తన ఫ్యామిలీ విశేషాలని సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంటూ ఉంటారు నమ్రత. మహేష్ కుమార్తె సితార కూడా సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకొని క్రేజీ సెలబ్రిటీగా మారిపోయింది. చిన్న వయసులోనే పలు యాడ్ షూట్ లు కూడా చేస్తుంది. ఇక మహేష్ కొడుకు గౌతమ్ విదేశాల్లో చదువుకుంటున్నాడు. ఇదిలా ఉంటే తమ పిల్లల గురించి, అలాగే మహేష్ గురించి ఎలాంటి మంచి విషయం ఉన్నా నమ్రత వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తో షేర్ చేసుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా నమ్రత తన కొడుకు గౌతమ్ గురించి చేసిన ఎమోషనల్ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.' ఇకపై గౌతమ్ ఘట్టమనేని ఫ్యామిలీకి దూరంగా ఉండబోతున్నాడు. గౌతమ్ ఉన్నత చదువుల కోసం న్యూయార్క్ వెళుతున్నాడు.

న్యూయార్క్ యూనివర్సిటీలో గౌతమ్ కొత్త అధ్యాయం ప్రారంభించబోతున్నాడు' అంటూ నమ్రత తన పోస్టులో తెలిపింది. అంతేకాకుండా..' నీ హార్డ్ వర్క్, ఫ్యాషన్, డిటర్మినేషన్ చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. నువ్వు మరింత ఎత్తుకు ఎదగాలి' అంటూ కొడుకు గురించి సోషల్ మీడియా వేదికగా రాసుకొచ్చింది. దీంతో నమ్రత చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియా అంతటా వైరల్ గా మారింది. దాదాపు ఈ పోస్ట్ కి 83 వేలకు పైగా లైక్స్ రావడం విశేషం. ఇక ఈ పోస్ట్ చూసిన ఫ్యాన్స్ అంతా గౌతమ్ కి ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. అయితే గౌతమ్ న్యూయార్క్ యూనివర్సిటీలో ఏం చదవబోతున్నాడు అనే విషయాన్ని మాత్రం నమ్రత రివీల్ చేయలేదు. మొత్తం మీద గౌతమ్ న్యూయార్క్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవబోతున్నడనే విషయం తెలిసి మహేష్ ఫ్యాన్స్ తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. కాగా ఈ ఉన్నత చదువులు పూర్తయ్యేంతవరకు గౌతమ్ కుటుంబానికి దూరంగా విదేశాల్లోనే ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అభిమానులు గౌతమ్ హీరోగా ఎంట్రీ ఇచ్చి తన తండ్రి వారసత్వాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నారు. మరి చదువు అయిపోయాక అయినా గౌతమ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తాడా? లేదా అనేది చూడాలి. ఇక మహేష్ బాబు విషయానికొస్తే, ప్రస్తుతం 'గుంటూరు కారం' సినిమాతో బిజీగా ఉన్నాడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# శ్రుతిహాసన్ ఈసారి అంతా సీక్రెట్ గానే!



శ్రుతిహాసన్ లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ఎవరో తెలిసిందే. అతడే ఇటలీ మ్యూజిషన్ మైఖేల్ కోర్సలే. ఇతగాడితో శ్రుతిహాసన్ ఏ రేంజ్ లో మునిగి తేలిందో తెలిసిందే. శ్రుతిహాసన్ లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ఎవరో తెలిసిందే. అతడే ఇటలీ మ్యూజిషన్ మైఖేల్ కోర్సలే. ఇతగాడితో శ్రుతిహాసన్ ఏ రేంజ్ లో మునిగి తేలిందో తెలిసిందే. తొలి పరిచయం ..అది స్నేహంగా మారడం..అటుపై ప్రేమ పుట్టడం...ఆ వ్యవహారంతా తండ్రి కమల్ హాసన్ దృష్టికి వెళ్లడం... పెళ్లి ప్రపోజల్ ..కలిసి అంతా పార్టీలు ఏంజాయ్ చేయడం..కలిసి డిన్నర్ లు చేయడం ఇలా చాలా తంతగమే జరిగింది.

ఇక మెడలో మూడు మూళ్లు వేదయం..ఏడు అడుగులు నడవడమే ఆలస్యం అనుకున్నారు? అతగాడితో ప్రేమలో ఉన్న సమయంలో సినిమాలు సైతం సరిగ్గా చేయని సంగతి తెలిసిందే. అతంగా మైఖేల్ ప్రేమలో మునిగి తేలింది. ఇంతలోనే ఆబంధం వీగిపోయిందంటూ అభిమానుల గుండె పగిలే వార్త బయటకు వచ్చింది. ఆ బంధం ఎందుకు వీగిపోయిందన్నది ఇప్పటికీ మిస్టరీనే. ఈ మనోవేదనతో శ్రుతిహాసన్ కొన్నాళ్లు సోషల్ మీడియాకి దూరమైంది.

తిరిగి కెరీర్ పై ఫోకస్ చేసేందుకు మానసికంగానూ మళ్లీ దృడపడింది. ఈ అనుభవంతో మళ్లీ ప్రేమలో పడదనుకున్నారంతా? కానీ మైఖేల్ దూరమైన కొన్నళ్లకే డూడుల్ ఆర్టిస్ట్ శంతనపు హజారికాకు దగ్గరైంది. అయితే ఇతని విషయంలో మాత్రం శ్రుతి మొదటి నుంచి జాగ్రత్తగానే ఉంటుంది. మీడియాకి చిక్కకుండా చూసుకుంటుంది. అవసరమైతే తప్ప అన్ని సందర్భాల్లోనూ మీడియా ముందుకు తీసుకురావడం లేదు. వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయడం వంటికి కూడా పెద్దగా చోటు చేసుకోవడం లేదు. ఏం చేసినా అన్నింటిని రహస్యంగా దాచేస్తుంది. తొలి ప్రేమ వైఫల్యంతో ఎదుర్కున్న చేదు అనుభవాలు మళ్లీ రిటీప్ కాకుండా చూసుకుంటుంది. వృత్తి పరమైన కెరీర్ పరంగానూ అంతే జాగ్రత్తలు తీసుకుంటుంది. శంతను తోడు ఉన్నాడ కదా? అని సినిమాలు లైట్ తీసుకోలేదు. వృత్తి..వ్యక్తిగత జీవితాన్ని ఎంతో బ్యాలెన్స్ గా ముందుకు తీసుకెళ్తుంది. మరి శంతను హజారికా గురించి కమల్ హాసన్ కి తెలిసో ? లేదో? తెలియాలి సుమీ.

# బర్నింగ్ స్టార్ పక్కన పాయల్‌ని సెట్ చేస్తున్నారా?



అవకాశాల కోసం పాయల్ రాజుప్ ఎంతలా ప్రయత్నాలు చేస్తుందే కళ్ల ముందు కనిపిస్తూనే ఉంది. అవకాశాల కోసం పాయల్ రాజుప్ ఎంతలా ప్రయత్నాలు చేస్తుందే కళ్ల ముందు కనిపిస్తూనే ఉంది. 'ఆర్ ఎక్స్ 100' తో టాలీవుడ్ కి పరిచయమైన అమ్మడు అటుపై కొన్ని సినిమాల్లో నటించినా అమ్మడికి కలిసి రాలేదు. తెలుగుతోపాటు కన్నడలోనూ నటించింది. కానీ ఏవి పాయల్ కి పేరు తీసుకురాలేదు. అందం.. అభినయం..మంచి నటి అని పేరున్నా! అవకాశాలు అందుకోవడంలో మాత్రం వెనుకబడే ఉంది.

దీంతో లాభం లేదనుకున్న అమ్మడు అవకాశాలివ్వండిన డైరెక్ట్ గా అడగడం మొదలు పెట్టింది. 'మంగళవారం' చిత్రంలో పాయల్ మెయిన్ లీడ్ కి ఎంపికైంది? అంటే కారణం అలా అడిగి అవకాశం అందుకోవడం వల్లే. దర్శకుడు అజయ్ భూపతి వేరే హీరోయిన్ కోసం వెతుకుతుండగా...ఆవిషయం పాయల్ కి తెలిసి ఆ ఛాన్స్ నాకివ్వండి....అవసరం మేర టెస్ట్ షూట్ చేసి తీసుకోండని దర్శకుడిని అభ్యర్థించింది.

దీంతో అప్పటికే ఆమెతో ఉన్న పరిచయం సహా ఆ పాత్రకి సెట్ అవ్వడంతో 'మంగళవారం'లో ఛాన్స్ అందుకుంది. ఇటీవల రిలీజ్ అయిన ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే 'కాంతార-2' టీమ్ కూడా నటీనటులు కావాలని ప్రకటించింది. దీంతో పాయల్ వెంటనే లైన్ లోకి ఆ ఛాన్స్ నాకివ్వండి నేను నటిస్తాను అని పబ్లిక్ ప్లాట్ ఫాం సోషల్ మీడియా వేదికగా కోరింది. మరి పాయల్ ని వాళ్లు కన్సిడర్ చేస్తారా? లేదా? అన్నది తెలియదు గానీ..పాయల్ మాత్రం ఎంతో ఓపెన్ గా అవకాశం అడిగి తన ప్రయత్న లోపం లేదనిపించింది. మరి ఇలా పాయల్ అవకాశాలు అడగడం చూసో? లేక నిజంగా తన సినిమాలో పాయల్ అయితే సెట్ అవుతుందనో తెలియదుగానీ..మా సినిమా లో ఛాన్స్ ఇస్తాం నటించండని ఓ యువ నిర్మాత పాయల్ రాజ్ పుత్ ని అప్రోచ్ అయ్యాడుట. ఇద్దరి మధ్య మాట మంతి జరిగిందిట. హీరో ఎవరు? అని పాయల్ రాజ్ పుత్ అడిగితే బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు అని చెప్పాడుట. అయితే అందుకు పాయల్ అంగీకరించిందా? లేదా? అన్నది తెలియదగానీ..ఇద్దరి మధ్య డిస్కషన్ అయితే అంతవరకూ వెళ్లిందని సమాచారం.

# బ్లాక్ డ్రెస్ లో దివి స్టన్నింగ్ లుక్



సీజన్ 4 లో కంటెస్టెంట్ గా పాల్గొన్న దివి తన ఆట తీరుతోపాటు అందం, అభినయంతోను యూత్ ని బాగా ఆకట్టుకుంది. బిగ్ బాస్ బ్యూటీ దివి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కెరీర్ స్టార్టింగ్ లో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్స్ చేసిన దివి బిగ్ బాస్ తో ఒక్కసారిగా భారీ క్రేజ్ సొంతం చేసుకుంది. మహేష్ బాబు నటించిన 'మహర్షి' సినిమాలో ఓ కీలక పాత్రలో కనిపించి అందరినీ ఆకట్టుకున్న దివికి ఒక్కసారిగా బిగ్ బాస్ షోలో ఛాన్స్ వచ్చింది. సీజన్ 4 లో కంటెస్టెంట్ గా పాల్గొన్న దివి తన ఆట తీరుతోపాటు అందం, అభినయంతోను యూత్ ని బాగా ఆకట్టుకుంది.

హౌస్ నుండి బయటకు వచ్చిన తర్వాత వరుస అవకాశాలు అందుకుని సోషల్ మీడియాలోనూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఓవైపు వెబ్ సిరీస్ లు, మరోవైపు సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. రీసెంట్ టైమ్స్ లో తెలుగమ్మాయిల్లో దివి పేరు బాగా వినిపిస్తోంది. ఈమధ్య సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలను ఆరబోస్తూ నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ హాట్ బ్యూటీ లేటెస్ట్ ఫోటోషూట్లు అంతర్జాలంలో హాట్ టాపిక్ అవుతున్నాయి. ఇన్ స్టాగ్రామ్ వేదికగా తన హాట్ హాట్ ఫోటో షూట్లను షేర్ చేయడంతో అవి కాస్త సోషల్ మీడియా అంతట వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా దివి తన సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోల్లో డిఫరెంట్ ఫోజులిస్తూ మరోసారి ఆకర్షించే ప్రయత్నం చేసింది. బ్లాక్ డ్రెస్ లో మెరుస్తూ క్యూట్ స్టైల్ తో దివి దిగిన ఈ ఫోటోలను చూసి నెటిజన్స్ ఫిదా అయిపోతున్నారు. బ్లాక్ డ్రెస్ లో దివి అదిరిపోయిందని, దివి టూ హాట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాకుండా ఈమె లేటెస్ట్ ఫోటోలను చూసిన అభిమానులు సోషల్ మీడియా వేదికగా తెగ షేర్ చేస్తున్నారు. ఇక 2017 లో మోడల్ గా కెరియర్ స్టార్ట్ చేసిన దివి పలు ఫ్యాషన్ షో ల కోసం ర్యాంప్ వాక్ చేసింది. ఆ తర్వాత 2018 లో 'లెట్స్ గో' అనే సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మహేష్ బాబు 'మహర్షి' మూవీలో కనిపించింది. బిగ్ బాస్ సీజన్ 4 తో మరింత క్రేజ్ తెచ్చుకున్న దివి ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' మూవీ లో ఓ కీలక పాత్ర పోషించింది. ఆ సినిమాలో సునీల్ భార్యగా మంచి నటనను కనబరిచింది. ఈ సినిమాతో పాటూ లంబసింగి, ఏటీఎం అనే సినిమాల్లో నటించింది. ప్రస్తుతం కొన్ని చిన్న సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లలో నటిస్తోంది.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.